# తడిచేతుల సముద్రం

తడిచేతుల సముద్రం

తడిమి

తలబాదుకొంటుంది

శిలలపై. .

బడితెలేని

బడిపంతులు

పొడవాటి ఒడ్డు

అదిలిస్తోంది

చదవలేని కెరటాలను

పచార్లు చేసేవారిని

విచారం లేని చలిగాలి

వీచి, పరామర్శిస్తుంది.

కనురెప్పలు లేని చేప

తనువు చాలించాక

తనకు తెలియని లోకాన్ని

కనగలదు ఏకంగా!

14.08.97